మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 28 మార్చి 2024


# ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు

- ఉదయం 8 గంటల నుండి 4 సాయంత్రం గంటల వరకు బ్యాలెట్ రూపంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పైక భవనంలో ఏర్పాటుచేసిన శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ బుధవారం సాయంత్రం సందర్శించి వసతులను పరిశీలించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా అధికారులు ఆయన ఆదేశించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 101 మంది మిగతా 2లో

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

- నాగర్‌కర్నూల్ జిల్లాలో బిజెపి జెండా ఎగరడం ఖాయం
- నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని నాగర్‌కర్నూల్ జిల్లాలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అచ్చంపేట నియోజకవర్గ పరిధి విస్తృతస్థాయి బిజెపి కార్యకర్తల సమావేశం అచ్చంపేట పట్టణంలో చంద్రారెడ్డి గార్డెన్లో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ సభ్యులు పొతుగంటి రాములు, నాగర్ కర్నూల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటీ భరత్ ప్రసాద్, జాతీయ బీసీ కమిషన్ మాజీ ఆచారి పాల్గొని ఎన్నికలలో విజయానికి అవసరమైన విధంగా కార్యకర్తలను సంసిద్ధం చేయడంలో భాగంగా నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్ గెలుపులో కీలక పాత్ర పోషించాలన్నారు. భరత్ ప్రసాద్ని గెలిపిస్తే ఈ ప్రాంతానికి మిగతా 2లో

# అక్రమ వెంచర్లపై చర్యలేవి..?

- చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్న అధికారులు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణం, మండల పరిధిలో ఉన్న వెంచర్లు అక్రమమని అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోని కురుమిద్ద శివాల్లో గల సర్వేనెంబర్ 736/2బి, 736/4 ఆరు ఎకరాల వెంచర్, సర్వేనెంబర్ 54/ యు గల 1400 గజాల జిపికి ఇవ్వాల్సిన భూమిలో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసుకొని విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి, అదేవిధంగా మండల పరిధిలోని తాండ్ర గ్రామ శివారులో గల సింగపూర్ కాలనీ సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346, గల 20 ఎకరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్ లో జీపికి ఇవ్వాల్సిన 10 శాతం భూమిని కొందరు ఆక్రమించుకొని విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి, ఈ వెంచర్ 2018 జీవో ప్రకారం ఏర్పాటు చేశారా తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది, అదేవిధంగా కురుమిద్ద శివారులో గల సింగపూర్ సర్వేనెంబర్ 33, 34, 35, 36, 37, గల 100 ఎకరాల్లో ఏర్పాటుచేసిన



2లో

**అక్రమ వెంచర్ల పై చర్యలకు ఆదేశం : కమిషనర్ ఆశ్రిత్ కుమార్**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అక్రమ వెంచర్ల ను పరిశీలించి చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ వెల్లడించారు. 54/యు వెంచర్‌ను పరిశీలించడం జరిగిందని, ఆ వెంచర్ సర్వే అనంతరం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, అక్రమ వెంచర్ లని తెలిస్తే ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.



# వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

- వారంలో 3 రోజులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి
- తాగు నీటి వృధాను అరికట్టి, నీటి పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- నీటి సరఫరాలో సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్సు హాల్లో తాగునీటి సమస్య, ఉపాధిహామీ పనులపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మిగతా 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నేడు జరిగబోయే ఉమ్మడి జిల్లాల, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉపఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయనికి నిన్న మధ్యాహ్నం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పోలీసు అధికారులు చేరుకొని బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. 80 మంది లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీసు బలగాలచే పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ కేందం చుట్టూ బారికెడ్స్ ఏర్పాటు, క్యూ లైన్స్ ఏర్పాటు, ట్రాఫిక్ డైవర్షన్ తదితర ఏర్పాట్లను చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, ఎస్.బి.సిఐ రామ్ లాల్, నారాయణపేట సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్, ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రాలను ఏర్పాటు

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని సేకరించేందుకు జిల్లాలో 64 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 4వ తేదీన జిల్లాలో మొదటి విడతగా 32 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గద్వాల మండలంలో - 18, గట్టులో- 5, కేటిదొడ్డి - 9, మొత్తం 32 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మిగిలిన 32 కేంద్రాలను ఏప్రిల్ 10న రైతులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో - 43, పిఏసియస్ ఆధ్వర్యంలో - 21 కేంద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా సేకరించడం జరుగుతుందన్నారు. ఐకేపీ, పిఏసియస్ ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు కలెక్టర్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరి %ూ%- గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ .2203/- సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2183/- రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధర లభించాలంటే రైతులు తప్పనిసరిగా ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం 17 కు తక్కువ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తప్పకుండా తమ వెంట బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తీసుకురావాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం తరలిరాకుండా నందిన్నే, ఇర్కిచెడ్, బల్గెర, ర్యాలంపాడు, సుంకేసుల, పుల్లూరు, బైరాపురంల వద్ద ఏడు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలియజేశారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఓటర్లు బ్యాలెట్ రూపంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ తహసిల్దార్ చంద్రశేఖర్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలేవి..?

(మొదటిపేజీ తరువాయి)

వెంచర్లలో అంతుచిక్కలేని అక్రమాలు జరిగినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది, ఈ వెంచర్లలో జిపికి ఇవ్వాల్సిన 10శాతం భూమిని కొందరు ఆక్రమించుకొని విక్రయించి సొమ్ము చేసుకున్నారని విమర్శలు ఉన్నాయి, అదేవిధంగా కురుమిద్ద సర్వేనెంబర్ 25, 26, 27 లో 30 ఎకరాల్లో ఏర్పాటుచేసిన వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి అప్పటి అధికారులు ప్లాట్ల రాళ్లను తొలగించడం జరిగింది, తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతి స్కీం ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిసింది, గత ప్రభుత్వం లో అధికారులు, అక్రమాలు చేసే రియల్ వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా సాగింది, ప్రభుత్వం మారడంతో అక్రమాలకు వంత పాడిన అధికారులకు గుబులు మొదలైందని చెప్పవచ్చు, అక్రమాలు బయటపడితే పరిస్థితి ఏంటనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది, అక్రమ వెంచర్ లని కొందరు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడం పట్ల సార్వత్రా విమర్శలు గుప్పిస్తున్నాయి, ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ వెంచర్లపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆయుర్వేద మెడికల్ కళాశాల తీసుకొస్తారన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ట్రైబల్స్ ఎక్కువగా ఉండే ప్రాంతం కాబట్టి వారికి కేంద్ర ప్రభుత్వం తరపున పథకాలు తీసుకొస్తామన్నారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ నాకు జీవితంలో ఇద్దరు ఆదర్శం వారిలో ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరొకరు మా నాన్న ఎంపీ రాములు ఎందుకంటే శత్రువుని సైతం క్షమించే మనస్తత్వం అదేవిధంగా ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఒకే విధంగా ఉండే వ్యక్తి అన్నారు. అయోధ్యలో రాములవారు మరియు అచ్చంపేటలో ఎంపీ రాములు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు, జిల్లా మహిళా నాయకులు పలు మండలాల నాయకులు, బీజేవైఎం నాయకులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మోర్చా నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శ్రీ రంగనాథుని గుడిలో హీరో హీరోయిన్ల వివాహం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం శ్రీశ్రీశ్రీ రంగనాథుని ఆలయంలో హీరో సిద్ధార్థ్ హీరోయిన్ అదితి రావు హైదరని వివాహం చేసుకోవడం జరిగింది. ఇది సినిమా లో జరిగే ఉట్టి పెళ్లి కాదు పంచభూతాల సాక్షిగా అత్యంత సన్నిహితుల సమక్షంలో హీరో సిద్ధార్థ మూడు ముళ్ళు వేయడం జరిగింది. అదితి వనపర్తి సంస్థానాధిషుల వారసుల్లో ఒకరు. వీరి ప్రేమ ప్రయాణం "మహా సముద్రం"సినిమా షూటింగ్ నుండి మొదలైంది. సిద్ధార్థ్ అదితి రావు ఇద్దరికీ ఇది రెండో వివాహము.

## గోశాలకు గడ్డి దానం చేసిన కానకుర్తి వాసి



**నారాయణపేటటౌన్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రములో నిర్వహింపబడుతున్న శక్తి పీఠం సురభి గోశాలకు, కానుకుర్తి గ్రామానికి చెందిన కోస్గి దానప్ప ఒక ట్రాక్టర్ సొప్పును దానంగా సమర్పించడం జరిగింది. శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ మాట్లాడుతూ వారి సమస్త కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. మీ కుటుంబ సభ్యుల జన్మదినముల సందర్భంగా లేదా వివాహ వార్షికోత్సవముల సందర్భంగా లేదా మరే ఇతర శుభ సందర్భంలోనైనా మీరు పూర్వికుల ,పెద్దల దినవారాల సందర్భంగా, వారి జ్ఞాపకార్థం కూడా గోశాలకు వరిగడ్డి, సొప్ప, పచ్చిగడ్డి, తదితర వస్తురూపంలో దాతలు దానం సమర్పించుకోవచ్చు అని దానము ఒక్క గోశాల ముక్కోటి దేవాలయాలతో సమానం గోశాలలను ఆదుకుందాం గోసంతతిని రక్షించుకుందాం అని సందేశం ఇచ్చారు

# తొలగించిన అంగన్వాడీ టీచర్స్ ను విధుల్లోకి తీసుకోవాలి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ డివిజన్ పరిధిలోని చింతలపల్లి గ్రామంలో రాజకీయ కక్షలతో తొలగించిన అంగన్వాడీ టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె డిమాండ్ చేస్తూ అనంతరం పిడి కార్యాలయం అదనపు పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థ ఏర్పడి దాదాపు 60 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లను రాజకీయ కక్షలతో తొలగించడం దుర్మార్గమని ఆమె అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఊర్లో సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లను వారి యొక్క భర్తల రాజకీయ కక్షల ఆధారంగా తొలగించడం దుర్మార్గమని తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సరైన కారణాలు చెప్పకుండా దొంగ కాగితాలు సృష్టించి మెమోలు ఇవ్వడం వాటికి సమాధానం ఇవ్వాలని సూపర్వైజర్లు సిడిపిఓలు ఒత్తిడి తీసుకురావడం టీచర్ల పైన అనేక రకాల ఆరోపణలు మోపుతూ వారిని తొలగించడం సరైన చర్య కాదని తమ ప్రతాపమంత క్రింది స్థాయి అంగన్వాడి టీచర్లపై చూపడం సరియైన చర్య కాదని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నో కష్టాలు పడి ఇన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న కనీసం ఏమాత్రం కనికరం చూడకుండా అధికారులు రాజకీయ నాయకులు ఇద్దరూ కలిసి తొలగించడం రాజకీయ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తడమేనని ఆమె అన్నారు. ఇప్పటికైనా తొలగించిన అంగన్వాడీ టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని దీనికి అధికారులు బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల డి ఈశ్వర్ పొదిల రామయ్య కోశాధికారి గుంపల్లి అశోక్ మరియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ ప్రధాన కార్యదర్శి చంద్రకళ భారతి నిర్మల వెంకటమ్మ యాదమ్మ అనిత శోభ కృష్ణవేణి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత పట్ల గ్రామ ప్రజలకు అవగాహన





**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఎంబీఎస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరంలో బాగంగా బుధవారం మహబూబ్నగర్ రూరల్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, స్వరూప వాలంటీర్స్ తో కలసి గ్రామంలోని పాటశాల పరిసర ప్రాంతాలలో, కూడలలో ముండ్ల చెట్లను తొలగించి, వీధులను శుభ్రం చేశారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని, ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. మంచినీటిని వృధాగా రోడ్ల పై వదిలితే, మురుగు ఈగలు దోమలు పెరిగి రోగాల పాలవుతామని తెలిపారు. ఇటింటికి తిరిగి పరిశుభ్రత, పచ్చదనం, మొక్కల పెంపకం ఉపయోగాలపై అవగాహన కల్పించారు . అనంతరం పాఠశాల అవరణలో చెట్లకు పాదులు చేసి నీటిని పోశారు. కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారులు స్వరూప, గ్రామ యువత ప్రకాష్ రెడ్డి యన్.యస్.యస్.వాలంటీర్స్ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని మార్కెట్ అధికారులు...





**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కల్వకుర్తి మార్కెట్ యార్డ్ కార్యాలయ అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. బుధవారం 11 గంటల 30 నిమిషాలు అయినప్పటికీ కార్యాలయంలో కాలి కుర్చీలే దర్శనమిచ్చాయి, నిత్యం కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇదే తీరుగా విధులకు హాజరవుతున్నట్లు తెలిసింది, తమను ఎవరు అడిగే వారు లేరని సాకుతో ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్నారు. సమయపాలన పాటించని అధికారులు, సిబ్బందిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సంచిత్ గంగ్వార్‌తో కలిసి పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగునీటికి ఎలాంటి కొరత లేదని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం అవసరం ఉందన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని అయినప్పటికి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకుండా చూసుకోవడం అవసరమైతే ప్రైవేట్ బోర్లు లీజుకు తీసుకుని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ సిబ్బంది ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారంలో 3 రోజులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థ లో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా, తాగు నీటి వృధాను అరికట్టి, నీటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో నీటి వనరులు, సరఫరా వ్యవస్థలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వేగంగా పరిష్కరిచాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు బోర్డులు రాయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

– ***లేబర్ మొబిలైజేషన్ పెంచాలి..*** ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉందని కారణాలపై నివేదిక సమర్పించాలని సిబ్బందిని కలెక్టర్ అదేశించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి వారం సకాలంలో మస్టర్ పూర్తి చేసి సమయానికి కూలి డబ్బులు అందే విధంగా చూడాలని, నిర్లక్ష్యంగా బాధ్యతా రహితంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీలలో, హరితారంలో నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించి రక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, ఫాగింగ్, బ్లీచింగ్ చేస్తూ దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.డి డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి , మిషన్ భగీరథ ఎస్. ఈ జగన్మోహన్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, ఎపి.ఒ లు, డి. ఈ లు, ఎ.ఈ లు పంచాయతీ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న వీరంపల్లి గ్రామపంచాయతీ లోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా హెూమము వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పంచముఖి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## ఉయ్యాలవాడ సబ్ సెంటర్‌నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ ఉయ్యాలవాడ సబ్‌సెంటర్ నందు నిర్వహిస్తున్న ఇమ్మునైజేషన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి చిన్నారికి వాక్సినేషన్ చేయలని, ముందుగానే తయారుచేసుకున్న లబ్దిదారుల వివరాల ప్రకారం వాక్సిన్ చేయించాలని ఏ ఒక్క చిన్నారిని వదిలేయొద్దని సూచించారు. వాక్సిన్ నమోదు వివరాలను యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎమ్.ఎల్.ఎచ్.పి., ఏ.ఎన్.ఎమ్., ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన నందిపేట యాదమ్మ అనే మహిళ గత కొద్ది కాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. బుధవారం విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు బాధిత నివాసానికి చేరుకొని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణ పరిధిలో ఉన్న పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన మిత్ర ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్న ఉప్పల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామానికి చెందిన చదుర్వల్లి కృష్ణయ్య, పంజుగుల గ్రామానికి చెందిన సిహెచ్ రమేష్ అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణం కోసం బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఒక్కరికి 30 బ్యాగుల చొప్పునసిమెంట్‌ను అందజేశారు, నియోజవర్గ పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రమేష్ మాట్లాడుతూ ఉప్పల వెంకటేష్ చేసిన సహాయం మరువమని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, వట్టేపు కిషోర్, రమేష్ రాథోడ్, అంజి మహారాజ్ తదితరులు ఉన్నారు.

# రౌడీషీటర్స్ మేళా నిర్వహించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

## - మారండి మంచిగా బతకండి - ఎన్నికలవేళ రౌడీషీటర్ల పై స్పెషల్ ఫోకస్





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలో గతంలో రౌడీషీట్స్ ఓపెన్ అయిన వారికి నిన్న ఉదయం జిల్లా పరిధిలో ఉండే 56 మంది రౌడీషీటర్స్ కి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ రౌడీషీటర్స్ మేళా నిర్వహించి ప్రతి ఒక్కరూ ప్రస్తుతం ఏం పని చేస్తున్నారు, ఎలా జీవిస్తున్నారు వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం,స్థితిగతులను,నేర ప్రవృత్తి వైపు తిప్పడానికి ప్రేరేపించిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎస్పీ వారికి సూచించారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఎస్పీ అన్నారు. జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్లకు ఎస్పీ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఫోరెన్సిక్ మాడ్యూల్స్ మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో పురోగతితో, నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం అని అన్నారు. వారు ఏ నేరం చేసినా పోలీసులు ట్రాక్ చేస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పి.డియాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. నేరం చేసే ముందు, మీరు (రౌడీ షీటర్లు) మీ కుటుంబాలు మరియు వారి భవిష్యత్తు గురించి ఆలోచించాలి, రౌడీ షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారి సీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అదేవిధంగా రానున్న లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్‌లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పిలు ఎన్ లింగయ్య, మహేష్, సిఐ లు రామ్ లాల్, శివశంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్సై సునీత తదితరులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం

## - రామ్ చరణ్ యువత జిల్లా గౌరవాధ్యక్షులు ముకుంద నాయుడు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ దగ్గర రామ్ చరణ్ యువత మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా , జనసేన పార్టీ పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేస్తం ఫౌండేషన్ రక్త దాన కార్యక్రమం నిర్వహించి 30 యూనిట్ల రక్తం అందించారు. అనంతరం కేక్ కటింగ్ జరిపి తమ అభిమాన నటుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ యువత జిల్లా గౌరవ అధ్యక్షులు ముకుంద నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్, రామ్‌చరణ్ మార్గంలో వారి సిద్దాంతాలను సామాజిక సేవా స్ఫూర్తి కలిగి సేవామార్గంలో నడుస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా జీవితంలో ముందుకు సాగాలని, తద్వారా అందరూ ఆదర్శప్రాయంగా నిలవాలని, యువత రక్త దానం చేయడం వలన కలిగే ఉపయోగాలను అందరికీ తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువత అధ్యక్షులు జి. బాలక్రిష్ణ, ఉత్తేజ్, శ్రీనివాసులు, %=%.కృష్ణ, కురుమూర్తి, హేమవర్ధన్, స్వామి, అఖిల్, చక్రి, రాజేష్, అనిల్, జానకి రాముడు, మహేష్, నరేష్, మద్దిలేటి, రాఘవేంద్ర, సంజీవ్, జనార్ధన్, వేణు, కిట్టి తదితరులు పాల్గొన్నారు.



# సాతర్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఎలాంటి అవినీతి పాలన లేని ఏకైక జాతీయ ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ, కుటుంబ పాలన లేని ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ, బీజేపీ పాలనలో మేకిన్ ఇండియా ద్వారా శరవేగంగా అభివృద్ధి చెందిన దేశం మన భారతదేశం. ఈ 10 సంవత్సరాలలో దేశంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం 43వేల 275 కి పైగా నేషనల్ హైవేస్ నిర్మించారు. మన దేశంలో రఫేల్ యుద్ధ విమానాలు తయారీ, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, ఉచిత రేషన్ బియ్యం గత 5 సంవత్సరాలుగా ఇస్తూ, మరల 5 సంవత్సరాలు ఇచ్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేసిన నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం, అలాగే గ్రామాలలో సి.సి రోడ్లు, %ాజుణ% బల్బులు, స్మశాన వాటికలు, రైతు వేదికలు, కరోన కష్ట కాలంలో ప్రతి మహిళకు 1500 రూపాయల ఆర్థిక సహాయం, ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు, మేకింగ్ ఇండియాలో భాగంగా నూతన ఉద్యోగాలు, రైతులకు సబ్సిడీ, మహిళలకు టాయిలెట్ల నిర్మాణం, ప్రపంచంతో పోలిస్తే మన దేశం ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండటం, 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయటం, పిఎం కిసాన్ స్కీం ద్వారా పంట సాగుకై రైతులకు పంట సహాయం వంటి ఎన్నో పథకాలు తీసుకొచ్చిన మోడీ ప్రభుత్వం, మరల ముచ్చటగా మూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని, అలాగే భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి పూర్తి పూర్తి మద్దతు ఇవ్వాలని అన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు అబ్దుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్సేన్ రావు మునిందర్ రెడ్డీ గజేంద్ర తదితరులు పాల్గొన్నారు

## నేడు పీయూలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ పై వర్క్‌షాప్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, కాలేజీ అఫ్ ఎడ్యుకేషన్, పాలమూరు విశ్వావిద్యాలయంలో సంయుక్తంగా అకాడమిక్ బ్లాక్‌లో రెడ్యూసంగ్ వాటర్ ఫుట్ ప్రింట్ అండ్ అవాయిడింగ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అనే అంశం పై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ప్రొ లక్ష్మీకాంత్ రాథోడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రోజు పరిపాలన భవనం లో అధికారులతో కలిసి వీసీ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో పర్యావరణం పై ప్లాస్టిక్ వినియోగం ఎలా ప్రభావితం చేస్తుందని అనే అంశం రిసోర్స్ పర్సన్ పద్మ వివరిస్తారని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు అధ్యాపకులు, స్కాలర్స్, విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ డా అదేర్ల కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా బషీర్ అహ్మద్, విభాగధిపతి డా జంగం విశ్వనాధ్ పాల్గొంటారని తెలిపారు.

## మహిళలు వ్యాపార రంగాలలో రాణించాలి



**మానవపాడు మేజర్‌న్యూస్:** పురుషులకు సమానంగా మహిళలు వ్యాపార, ఉద్యోగ రంగాలలో రాణించినప్పుడే కుటుంబాలలో ఆర్థిక స్థితిగతులు మారుతాయని మానవపాడు ఎస్‌బిఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా స్వాతి కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ దుకాణాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చదువు, ఉద్యోగం, వ్యాపారం, మహిళా సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి చెందాలని అన్నారు. దేశంలో మహిళలు ఉద్యోగాల తో పాటు, వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ కుటుంబాలకు తమ వంతు తోడ్పడును అందిస్తున్నారని అన్నారు. మహిళలు వ్యాపారాలు చేసి పురుషులకు తక్కువ కామని నిరూపించాలని అన్నారు. శుభకార్యాలకు, పెళ్లిలకు, మహిళలు చీరలపై, బ్లౌజులపై డిజైన్ల కోసం కర్నూల్ కి వెళ్లి డిజైన్లు వేయించుకోవడం మహిళలకు చాలా కష్టంగా మారింది. మానపాల్లో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్ పెట్టడం వల్ల మండలంలో ఉన్న గ్రామీణ ప్రాంత మహిళలకు అంత దూరం వెళ్లకుండా ఇక్కడే డిజైన్లు బ్లౌజులు, చీరలపై ముద్రించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, పావని, శ్రీ మోతి బాయి, లావణ్య, శోభ, సంధ్యారాణి, నాగేశ్వరరావు, పవన్ కుమార్, ఆర్ఎంపీ డాక్టర్ హుస్సేన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## జన్యుపరమైన వ్యాధులపై మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బయోటెక్నోలజీ (జీవ సాంకేతిక విజ్ఞాన శాస్త్రపు) ఆధ్వర్యంలో మార్చ్ 27 నుండి ఈ రోజు వరకు సీసీఎంబి మరియు వి ఐ టి ఎం వారి సహకారం తో జీన్ హెల్త్ కనెక్ట్ మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ కెప్టన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో జన్యుపర వ్యాధులను ముందుగానే తెలుసుకోవడ%శీ% మంచిదని, వంశపార%శీ%పర్యంగా వచ్చే హిమోఫిలియా, సికిల్ సెల్ అనేమియా, డౌన్ సింర్డోమ్, వంటి జన్యు సంబంధిత వ్యాధుల గురించి తెలుసుకోవడం, నివారణ కూడా అవసరమని, సమాజానికి విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో బయోటెక్నోలజీ (జీవ సాంకేతిక శాస్త్రం) విభాగపు అధిపతి కాలమ్మ , అకాడమిక్ కోఆర్డినేటర్ లావణ్య, జంతు శాస్త్రం విభాగపు అధిపతి స్వాతి, రిసోర్స్ పర్సన్ కేదార్నాథ్, లెక్చరర ఇన్ బయోటెక్నోలజీ షబానా తబస్సు%శీ%, లెక్చర్ ఇన్ మైక్రోబయోలజి ప్రాచీ శ్రీవాస్తవ్, విద్యార్థినిలు పాల్గొన్నారు. కార్యక్రమలో విద్యార్థినులకు శిక్షణ ఇచ్చి రెండు రోజులపాటు అవగాహన కల్పిస్తూ, ప్రశంసా పత్రాలను అందచేస్తామని తెలిపారు.

## బీజేపీ పార్టీలో చేరికలు





**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో ఆ గ్రామానికి చెందిన లక్ష్మయ్య యాదవ్ సమన్వయంతో జిల్లా పార్టీ అధ్యక్షులు డి నారాయణ, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్వీఎస్ వెంకటేశ్వర్లు చిన్నగుంటపల్లి కి సంబంధించిన పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మన లక్ష్యం నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను వనపర్తి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. అన్ని గ్రామాల్లో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు, మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రాబోతున్నది ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పార్లమెంటు మన సెగ్మెంట్ లో కూడా బిజెపి బలపరిచిన భరత్ ప్రసాదును గెలిపించినట్లయితే నియోజకవర్గంలో చేయవలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకోవడానికి మనకు ఏకైక అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రాబోయే రోజులలో బిజెపి స్థానికప్రభుత్వాలో కూడా సర్పంచులు, ఎంపీటీసీలు అనేక మందిని తయారు చేయవలసిన అవసరం ఉందని కార్యకర్తలకు అవగాహన కల్పించారు. జడ్పిచైర్మన్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈరోజు చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని దానిని అందరూ ఉపయోగించుకొని ఉపాధిని చేకూర్చుకోవాలని యువకులు పెద్ద మొత్తంలో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరారు. పార్టీ అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ బిజెపి గతంలో కౌన్సిలర్ స్థాయి నుంచి ఈరోజు పార్లమెంటు సెగ్మెంట్ను గెలిచే స్థితి వరకు చేరుకున్నందున, గెలుపు అతి దగ్గరలో ఉందని దీనికి కార్యకర్తలు అందరూ నిరంతరం కృషి చేసి భరత్ ప్రసాద్ గెలుపును అందరూ ఆస్వాదించాలని కార్యకర్తలకు ఆదేశించారు. పార్టీలో చేరిన వారిలో కె.చిన్నయ్య బి.విష్ణు టి.పవన్ , జి.మల్లేష్, జి.నరసింహ, జి.రమేష్, ఏ.శేఖర్, మహేష్, పి.బాలకృష్ణ, కే.తిరుపతి ,భరత్, ఏ.భగవంతు, జయంత్, ప్రవీణ్, పి.కార్తీక్, పి.శివ, అమరేందర్, కే.స్వామి, ఏ. రాజు, కుమార్ ,ఎం.రాజవర్ధన్, జి. ఆంజనేయులు, కే.రాజు, జె. బాలరాజు, ఈ. వంశీ, డి.బాల్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గున్న లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామన్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, దాసరాజు ప్రవీణ్ మండల అధ్యక్షుడు సంద వెంకటేష్, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దుల దేవేందర్, వాకిటి సుదర్శన్, జైపాల్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, మేడమోని కుమార్, కరుణాకర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ మరియు పాఠశాల వార్షికోత్సవం






**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో గుడ్ షెఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వార్షికోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎస్సై నాగన్న హాజరైనారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం వల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని ఎస్ఐ నాగన్న తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని ప్రిన్సిపల్ రాజు తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దేవరకద్ర ఎస్సై నాగన్నకు ఘనంగా సాల్వతో సన్మానించిన గుడ్ షెఫర్డ్ స్కూల్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగన్న, ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయ బృందం, ఐఎఫ్టియు సాంబశివుడు, నాగరాజు, మహేష్ ,అఖిల్, శేషు, కె.మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వట్టెం వెంకన్న బ్రహ్మోత్సవాలు





**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఈ నెల 22వ తేదీ ప్రారంభమైన వట్టెం శ్రీ వేంక టేశ్వర స్వామి 38వ వార్షిక బ్రహ్మోత్స వాలు బుధవారం నాడు ఘనంగా ముగిశాయి. స్థానాచార్యులు సముద్రాల శ్రీమన్నారా యణ చార్యులు, ప్రధాన అర్చకులు వెంకట ప్రసాదచార్యు లు ఆధ్వర్యంలో అర్చక బృందం శాస్త్రోక్తం గా హెూమం, అభిషేకం నిర్వహించి స్వామి వారి పుష్కరిణిలో చక్ర స్నాన ఘట్టాన్ని పూర్తి చేశారు. అనంతరం శ్రీ పుష్ప యాగ ద్వాదశారాదన, సప్తావరణం గావించి ద్వజావరోహనతో ఆరు రోజులుగా సాగిన బ్రోహ్మోత్సవాలను ముగించారు. ముగింపు కార్యక్రమంలో బ్రహ్మోత్సవ కైంకర్యపరులు అనంత క్రాంతి కుమార్ రెడ్డి దంపతులు, సందడి ప్రతాప్ రెడ్డి సోదరులు, పెరుమాళ్ళ సచ్చితానంద రెడ్డి , పాండు రంగా రెడ్డి, నరేందర్ రెడ్డి, చంద్రా రెడ్డి, బండారు రాజశేఖర్, జక్పాల్ రెడ్డి, భాస్కరాచారీ, నరసింహా స్వామి,తివారీ, విజయ్ మిశ్రా, శ్రీనివాస్, రామ కృష్ణ,రామ తేజ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొండనొళ్ళ కృష్ణయ్యను ఆహ్వానిస్తున్నాం -సీనియర్ నాయకులు సదాశివ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మాజీ సర్పంచ్ కొండనొళ్ళ కృష్ణయ్య ను పార్టీ లోకి రావడాన్ని ఆహ్వానిస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సదాశివ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సదాశివ రెడ్డిని పోమాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొండనొళ్ళ కృష్ణయ్య లను రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టీపీసీసీ కార్యదర్శి దారా భాస్కర్‌లు కలిసి ఇరువురి మధ్య సమన్వయం చేసారు. ఇటీవల సీడబ్ల్యూసీ మెంబర్, ఏఐసీసీ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా సోషల్ మీడియాలో అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలుసుకుని వారిని సమన్వయ పరిచారు. ఈ సందర్భంగా సదాశివ రెడ్డి మాట్లాడుతూ టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టీపీసీసీ కోఆర్డినేటర్ దారా భాస్కర్ సమక్షంలో డీసీసీ జనరల్ సెక్రటరీ సదాశివ రెడ్డి కృష్ణయ్యని కాంగ్రెస్ కండువా కప్పి ప్రేమ పూర్వకంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. పోమాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

## హరితహారం పై నిర్లక్ష్యపు నీడ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** టిఆర్ఎస్ సర్కారు గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన సంగతి అందరికీ తెలిసిందే అధికారుల నిర్లక్ష్యంతో మనపాడు మండల పరిధిలోని మద్దూరు శివారులో రాధాస్వామి ఆశ్రమం దగ్గర మంటలో ఖాళీ బూడిదవుతున్నాయి .ప్రతి ఏటా లక్ష్యం మేర హరితహారం మొక్కలు నాటుతున్న వాటి సంరక్షణ మాత్రం గాలి వదిలేస్తున్నారు. అవిన్యూ ప్లాంటేషన్ పేరుతో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రోడ్డుకు ఇరువైపులా వేల సంఖ్యలో మొక్కలు నాటారు. కానీ వాటికి సంరక్షణ బాధ్యతలు మాత్రం పట్టించుకోవడం లేదు. రోడ్డుకు ఇరువైపులా గడ్డి ఏపుగా పెరగడంతో వేసవిలో అవి ఎండిపోవడం ఆకతాయిలు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో హరితహారం మొక్కలు కూడా ఖాళీ బూడిదయ్యాయి. పంచాయతీలు సిబ్బంది గానీ మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. మొక్కలకు నీరు లేకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. అయితే మొక్కల సంరక్షణ బాధ్యత మీది అంటే మీదని అటు పంచాయతీలు ఇటు ఉపాధి హామీలు మున్సిపల్ సిబ్బంది ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారు. అదేవిధంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ సిబ్బంది హరితహారం మొక్కలకు గొర్ల గేదలు మేకలు మేస్తే వాటిని పట్టుకుని 2 వేలు 3 వేలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మునిసిపల్ ఆఫీస్ కి తీసుకెళ్తాము. మీపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని గొర్ల కాపర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇలాంటి వాటికి మాత్రం ముందున్నారు. హరితహారం మొక్కలకు కంచ ఏర్పాటు చేసి వాటికి రక్షణగా ఉండాల్సిన అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారని గొర్ల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హరితహారం మొక్కలు ఎండకుండా కాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలింగ్ స్టేషను పరిశీలించిన జెడ్పీ సీఈవో



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్‌ను బుధవారం జెడ్పీ సీఈవో దేవసహాయం, ఎంపీడీవో వెంకట్ రాములుతో కలిసి పరిశీలించారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు, ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని కోరారు.

## రామ్ చరణ్ జన్మదినం సందర్భనగా రక్తదాన శిబిరం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా జిల్లా మెగా ఫ్యాన్స్, అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు ప్రాణం స్వామి నాయుడు ఆదేశాలతో గద్వాల జిల్లా అధ్యక్షుడు బోయ జమ్మన్న ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజోలి మండలం అధ్యక్షులు శివరామయ్య, నిషాక్, ఎం విరేష్, పి.వీరేష్ పాల్గొన్నారు.

## కాన్ కూర్తి పాఠశాలలో భగత్ సింగ్ 93 వ వర్ధంతి నివాళులు అర్పించిన పిడిఎస్‌యు నాయకులు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కానుకుర్తి హైస్కూల్‌లో బుధవారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా %ూణూఖ్ఖూ% ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పువ్వులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూణూఖ% దామరగిద్ద మండల్ అధ్యక్షులు వెంకటేష్ నాయకులు మహేష్ %ఖ్ూ% నాయకులు లాలేష్,అశోక్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

**- అచ్చంపేట నియోజకవర్గంలో 79 మంది ఓటర్లు - అచ్చంపేటలోని పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నేడు జరగనున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నికను నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక ఏర్పాట్లపై జిల్లా పరిధిలోని అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అచ్చంపేట పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉప ఎన్నిక నిర్వహణ పోలింగ్ ఏర్పాట్లపై మౌలిక వసతులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏఆర్వోలు, నోడల అధికారులు సమన్వయంతో పనిచేసి భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ పట్టణంలో ఒక్కో పోలింగ్ కేంద్రం చొప్పున జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 319 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 101 మంది ఓటర్లు, కొల్లాపూర్ నియోజకవర్గంలో 67 మంది ఓటర్లు, అచ్చంపేట నియోజకవర్గంలో 79 మంది ఓటర్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 72 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. ఇందుకోసం నాగర్ కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పైకా భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కొల్లాపూర్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల రూమ్ నెంబర్ 5 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి బి సెక్షన్ రూమ్ లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ హాల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ మాధవి. ఇతర అధికారులు తదితరులు ఉన్నారు

## నారాయణపేట జిల్లాలో తాగునీటి సమస్య లేదు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్య ఉండబోదని, జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా తాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 172 గ్రామాలకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు (రిజర్వాయర్) నుంచి చందాపూర్ కుసుమద్ పల్లి నీటి శుద్ధి కేంద్రం ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని, కోయిల్ సాగర్ లో ప్రస్తుతం 0.83 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయని ఈ వేసవి కాలంలో కోయిల్ సాగర్ నుంచి సరఫరా అయ్యే తాగునీటికి ఎలాంటి కొరత ఉండ దని కలెక్టర్ చెప్పారు. అలాగే జూరాల వెనుక జలాల నుంచి జిల్లాలోని 59 గ్రామాలకు పారేవుల, నందిమల్ల పథకాల ద్వారా తాగునీటి జరుగుతోందని, ఈ వేసవికి జూరాలలో నీళ్ళు తగ్గినా సంగం బండ రిజర్వాయర్ లో అందుబాటులో ఉన్న 0.7 టీఎంసీల నీళ్ల ల్లో 0.5 టీఎంసీలు తాగునీటికి వినియోగించుకునే అవకాశం ఉంటుందని, ఆయా పథకాల నుంచి కూడా తాగునీటి సరఫరా కు ఎలాంటి ఆటంకం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఇక శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం ద్వారా 180 గ్రామాలకు తాగునీటి సరఫరా నిత్యం జరుగుతోందని చెప్పారు. అయితే శ్రీశైలం నది జలాల నుంచి జూలై 15 వరకు నిరంతరం నీటి సరఫరా ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఇదిలావుండగా జిల్లాలోని మొత్తం 280 గ్రామ పంచాయతీలలో 1312 బోర్ వెల్స్ ఉన్నాయని, వాటిలో 308 బోర్ల కు మరమ్మతులు చేయాల్సి ఉందని, 282 బోర్ల మరమ్మతులు పూర్తయ్యాయి. వీటితో పాటు ఆయా గ్రామాల పరిధిలో 462 చేతి పంపులు ఉండగా వాటిలో 142 చేతిపంపుల మరమ్మతులు చేయాల్సి ఉందని, 145 చేతి పంపుల మరమ్మతులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక జిల్లాలో మొత్తం 4095 మీటర్ల మేర పైప్ లైన్ల లీకేజీల కు గాను 3525 మీటర్ల పైప్ లైన్ల మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. ఇక జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలోనూ పట్టణ వాసులకు ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల జనాభా అవసరాలకు ప్రతినిత్యం 7.30 ఎం. ఎల్. డీ ల తాగునీరు అవసరం ఉండగా మిషన్ భగీరథ ద్వారా మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి రోజు 7.30 తాగునీటి సరఫరా జరుగుతుందని చెప్పారు. ఒకవేళ భగీరథ తాగునీటి సరఫరాలో ఏదైనా ఆటంకం కలిగితే పట్టణంలోని 104 పవర్ బోర్ ల ద్వారా ప్రత్యామ్నాయంగా అన్ని వార్డులకు తాగునీటి సరఫరా చేస్తారని తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డుల జనాభా అవసరాలకు నిత్యం 2.80 ఎం ఎల్ డి ల తాగునీరు అవసరం ఉండగా మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం ద్వారా రోజూ 2.80 తాగునీటి సరఫరా జరుగుతోందని, ఈ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 140 పవర్ బోర్లతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇక జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల జనాభా అవసరాలకు గాను 3740 కే ఎల్ ల తాగునీరు అవసరముండగా మిషన్ భగీరథ ద్వారా 1390 కే ఎల్ ల నీటి సరఫరా జరుగుతోందని, స్థానికంగా ఉన్న పవర్ బోర్ల ద్వారా 6069 కే ఎల్ ల నీటి సరఫరా జరుగుతోందని, ఈ మున్సిపాలిటీలోనూ పట్టణ వాసులకు ఈ వేసవిలో తాగునీటి తిప్పలు ఉండవు అని జిల్లా కలెక్టర్ తెలిపారు

## నల్సా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి





**పాలమూరు మేజర్ న్యూస్ :** నల్సా పథకాలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి అన్నారు. బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సెన్సిటైజేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్యానల్ అడ్వొకేట్స్, జ్యువెనల్ జస్టిస్ బోర్డు అడ్వకేట్స్ ,లీగల్ ఎయిడ్ క్లినిక్స్ అడ్వకేట్స్, పార లీగల్ వాలాంటీర్స్ వర్క్ రిపోర్ట్ ను పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి చట్టాలపై అవగాహన పెంచాలని కోరారు. అనంతరం జిల్లా జైలును సందర్శించి వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఖైదీలసమస్యలను తెలుసుకొన్నారు. లోక్ అదాలత్ లోని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలను సంప్రదించాలని సూచించారు.

## గ్రామపంచాయతీ కార్మికుని పై దాడి చేసిన వారిని శిక్షించాలి

**పానగల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా లత్తిపురం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడు శ్రీను పై అకారణంగా దాడి చేసి గాయపరిచిన వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %ు% వర్కర్స్ యూనియన్, సిఐటియు వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము పానగల్ మండల కమిటీ అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సుగ్రీవుడు లు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లతిపురం గ్రామానికి చెందిన గొల్ల అంజి మద్యం మత్తులో పంచాయతీ కార్యదర్శి మల్లికతో గొడవ పడుతుండగా గొడవ పడొద్దని సామరస్యంగా మాట్లాడాలని సూచించిన గ్రామ పంచాయతీ కార్మికుడు శ్రీను పై అంజి దాడికి పాల్పడ్డాడని వారు పేర్కొన్నారు, నిరంతరం గ్రామ పరిశుభ్రతనే లక్ష్యంగా పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులపై దాడులకు పాల్పడడం సమంజసం కాదని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా లత్తిపురం గ్రామానికి చెందిన అంజి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
గురువారం
28 మార్చి 2024

## పేకాట, కోడి పందాలు ఆడే వారిపై చట్ట ప్రకారం చర్యలు

### - పబ్లిక్‌లో న్యూసెన్స్ చేసే వారి పై, ఓపెన్ డ్రింకింగ్ (మద్యం) చేసే వారి పై కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలో పేకాట, కొడి పందాలు, ఆడే వారి పై, పబ్లిక్ లో ఓపెన్ డ్రింకింగ్ (మధ్యం) త్రాగే వారి పై, పబ్లిక్ లో న్యూసెన్స్ చేసే వారి పై కఠినంగా వ్యవహరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు. సెక్షన్ 9(%అఅ) యా% గేమింగ్ యాక్ట్- 1974 ప్రకారం కొడి పందాలు ఆడటం, సెక్షన్ 9( %అ%), సెక్షన్ 3%�ు%4 సెక్షన్ ల టీఎస్ గేమింగ్ యాక్ట్-1974 ప్రకారం పేకాట ఆడటం చట్టరీత్య నేరం కావున జిల్లా లో ఈలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తిసుకొని కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని, మరియు పబ్లిక్ లో ఓపెన్ మధ్యం డ్రింకింగ్ చేసే వారు, న్యూసెన్స్ చేసే వారు ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని అట్టి వారి పై పోలీస్ వారు కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపారు.

## తప్పిన ప్రమాదం...



**మానపాడు మేజర్‌న్యూస్:** జాతీయ రహదారిపై లారీ బోల్తా పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బుధవారం మధ్యాహ్నం కర్నూల్ వైపు నుంచి లారీలో మొక్కజొన్నల లోడ్ వేసుకుని 44వ జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపుకు వెళుతుండగా సరిగ్గా బొరవెల్లి స్టేజి సమీపంలో లారీ టైర్ బ్లాస్ట్ కావడంతో లారీ పల్టీలు కొడుతూ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవరు క్లీనర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కవిత





**దేవరకద్ర (కౌకుంట్ల )మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలో పలు శుభకార్యాల్లో, పలు వివాహ వేడుకలలో, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి జి కవిత రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిబసవేశ్వర భజన పోటీలో మొదటి బహుమతి పొందిన తిమ్మాయపల్లి భజన బృందం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామ సమీపంలో ఉన్న ఆదిబసవేశ్వర స్వామి దేవాలయం జాతర మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి భజన పోటీలలో తిమ్మయపల్లి భజన బృందం మొదటి బహుమతి పదివేల నూట పదహారు రూపాయలు బహుమతిగా పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆద్వర్యంలో వారిని సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించలి

### - రోజుకూలీ 600 రూపాయల పెంచి ఇవ్వాలి

### - అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవనంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం జిల్లాలో అమలవుతున్న పరిస్థితిని కూలీల దుస్థితిని పై వివరంగా ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రశాంత్, సహాయ కార్యదర్శి హాజీ మాలంగ్ మాట్లాడుతూ మండుటెండల్లో గ్రామాల్లో పనిచేస్తున్న ఎన్ఆర్జిఎస్ కూలీలకు కనీస వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారుపనిచేసే ప్రదేశాల్లో కూలీలకు నిలువ నీడ లేదు తాగునీరు లేదు దాహార్తి తీర్చుకునేందుకు ఎలాంటి సదుపాయాలు లేవు. టెంట్లు పనిముట్లు సదుపాయాలు కల్పించవలసి ఉండంగా ఏ ఒక్క గ్రామంలో ఆ ఏర్పాట్లు లేవు గత పదేళ్ల క్రితమే ఉపాధి హామీ కూలీలకు పనిముట్లైన గడ్డపారలు పారలు టెంట్లు సరఫరా చేశారు. కానీ నేటికీ అవి ఎక్కడ కూడా కనిపించడం లేదు వేతనంతో పాటు పనిముట్ల కు ఇవ్వవలసిన రూపాయలు కూలీలకు కలిపి ఇవ్వవలసి ఉండగా అది కూడా జరగటం లేదు. వందల వేల మంది ఉపాధి హామీ కూలీలు సంఖ్య రోజురోజుకు పెరగవలసి ఉండగా తగ్గిపోతున్నది.గట్టి నేలల్లో వడ్లు పారం పాండు తుప్పలు తీసివేయడం కంపను తొలగించడంగట్టి నెలలో ఒడ్డు తీయటం కోపులు వేయటం అనేక రకాల పనులు చేస్తున్న కూలీలకు కొలతల ప్రకారంగా లెక్క కట్టడం వల్ల రోజు వరి కూలీ చాలా తక్కువగా పడుతుందన్నారు వేసవి సీజన్ లో పనికి వచ్చేవారు మహిళా కూలీలు అధికంగా వస్తున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మలంగ్, నాయకులు కనక రాయుడు సాయిలు నరసింహ రాజులు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులకు గురి చేసిన వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 20,000/ రూ. జరిమానా విధింపు

**మక్తల్, మేజర్ న్యూస్:** బుధవారము రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ హరిజన్ నరసింహ సన్నాఫ్ దొడ్ల చిన్న కిష్టప్ప గ్రామము భూత్పూర్, మక్తల్ మండలం పైన నేరము నిరూపణ అయినందున నేరస్తునికి పది సంవత్సరాల జైలు శిక్షతో పాటుగా ఇరవై వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వనైనది. కేసు యొక్క పూర్వపరాలు తేదీ 2020-10-26 న నేరస్థుడు తన భార్య అయిన నరసమ్మ వయసు 20 సంవత్సరాలు రాత్రి భోజనం చేసుకొని పదిన్నర గంటలకు పడుకున్నారు తేదీ 2020-10-26 న తెల్లవారుజామున అందాల 3.50 నిమిషాలకు నిద్రలేచి చూడగా తన భార్య కనిపించలేదని ఫిర్యాదుపై అప్పటియస్.ఐ రాములు మక్తల్ ప్రస్తుతము ఎస్హెచ్ఓ టపాచెబుత్రి హైదరాబాదు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా తర్వాత ఇన్వెస్టిగేషన్లో భాగంగా మృతురాలి తల్లి అయిన మీసాల భీములమ్మను విచారించగా మృతురాలు అయిన నరసమ్మ మరియు హరిజన నరసింహులు ప్రేమించి సంవత్సరం క్రితము ప్రేమ వివాహం చేసుకున్నారు రెండు నెలలు మంచిగా సంసారం చేసుకున్నారు తర్వాత నేరస్తులు అయిన హరిజన్ నరసింహ అతని తల్లి మరియు తండ్రి నీవు ఎలాంటి కట్నం లేకుండా ప్రేమ పెళ్లి చేసుకున్నావని రెండు లక్షల కట్నం ఐదు తులాల బంగారం తీసుకురావాలని వేధింపులకు గురి చేయగా గ్రామస్తుల సమక్షంలో వారికి సర్ది చెప్పి దసరా పండగకు ఇస్తామని తెలిపిన, వారి యొక్క వరకట్న వేధింపులు భరించలేక భూత్పూర్ రిజర్వాయర్లో దూకి ఆత్మహత్య చేసుకున్నది అని తెలపడం వల్ల ఇట్టి కేసు మధుసూదన్ రావు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ నారాయణపేట ప్రస్తుతం అడిషనల్ డీసీపీ సైబరాబాద్ హైదరాబాద్ కేసును పరిశోధించి నేరస్తులకు వ్యతిరేకంగా పదహారు మంది సాక్షులను విచారించి నేరస్తులపై చార్జిషీటు కోర్టులో వేయగా శ్రీ ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదకొండు మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా, మక్తల్ సిఐ చంద్రశేఖర్ ఆదేశానుసారం యస్.ఐ భాగ్యలక్ష్మిరెడ్డి మక్తల్ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ కబీర్, కే బీమ్ రాజ్ లు సాక్షులకు సమన్సు తామీలు చేయగా బాలకృష్ణ కోర్టులైజన్ ఆఫీసర్, విజయ్, సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరిచగా నేరస్తుని నేరము నిరూపన అయినందున నేరస్తునికి పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఇరవై వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీయస్ నేరస్తునికి శిక్ష పడడంలో బాగాపనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌నుయస్.పి అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## వరి పంటకు బోనస్, రుణమాఫీ,రైతుబంధు, తక్షణమే అమలు చేయాలని తాసిల్దార్‌కు వినతి పత్రం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రైతులకు తక్షణమే రైతు రుణమాఫీ, వరి పంటకు 500 బోనస్, రైతుబంధు అందరికీ తక్షణమే అమలు చేయాలని,బిజెపి పార్టీ మండల ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి ,బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రామరాజు ,అనిల్ కుమార్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు గుండాల రాఘవేందర్ గౌడ్ వివిధ మోర్చలా అధ్యక్షులు కార్యదర్శులు కలిసి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి,తాసిల్దార్ ఎల్లయ్యకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడుగుల రాజు, కోట్ల శీను, గుముడాల శ్రీనివాసులు గౌడ్, వడ్ల బాలరాజు, శివ చారి, మరియు వివిధ గ్రామాల బిజెపి నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండల బిజెపి పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో బిజెపి పార్టీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. దేవరకద్ర అసెంబ్లీ కన్వీనర్ గా కురువ రమేష్, కౌకుంట్ల బిజెపి పార్టీ మండల ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, అధ్యక్షతన కౌకుంట్ల మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రామారాజు, అనిల్ కుమార్ యాదవ్. బీజేవైఎం మండల అధ్యక్షులుగా గుమ్మడాల రాఘవేందర్ గౌడ్ ని నియమించారు. అదేవిధంగా వివిధ మోర్చలా అధ్యక్షులను కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అసెంబ్లీ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి నూతనంగా ఎన్నుకోబడిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌకుంట్ల నూతన కమిటీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన పురస్కరించుకొని గద్వాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో వార్డ్ కౌన్సిలర్ బండల పాండు సహాయంతో బజ్జి బండి మధు ఆధ్వర్యంలో రామ్ చరణ్ అభిమానులు రక్తదానం బుధవారం నిర్వహించారు. సుమారుగా 12 మంది అభిమానులు రక్తాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ స్టాఫ్, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## పాములను ఎవరు చంపవద్దు

### - స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్



**వనపర్తిటౌన్, మేజర్న్యూస్:** పాములను ఎవరుచంపవద్దని, పంటలను రక్షించుటలో పాములు రైతులకు ఎంతో మేలు చేస్తా యని స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్ అన్నారు.వనపర్తి పట్టణ పరిధిలోని నాగవరంలో బుధవారం ఓ ఇంటీ ఆవర ణంలో పూల చెట్టుపై నాగుపాము ఉండ డంతో కృష్ణ సాగర్ కు సమాచారం అందిం చారు. స్పందించిన ఆయన వెంటనే అక్కడికి చేరుకుని పామును బంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పాముల గూడు చెదిరిపో వడంతోనే కొత్తగూడు వెతుకుటలో అవి మన ఇంట్లోకి వస్తున్నాయని, ఎవరు కూడా భయందోళనకు గురి కావలసిన అవసరం లేదని ఆయన అన్నారు. పాములను చూస్తే మనకు ఎంత భయమో మనల్ని చూస్తే పాములకు అంతే భయమని ఆయన అవగాహన కల్పించారు. పాములు కనిపిస్తే చంపకుండా మాకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు తెలిపారు.

## రామాలయానికి వేలం పాట ద్వారా రు. 1లక్ష 66 వేలు ఆదాయం



**లింగాల, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి టెంకాయలు, తైబజార్ వేలం పాట ద్వారా రు. 1లక్ష 66 వేలు ఆదాయం వచ్చింది. శ్రీ రామనవమికి స్థానిక రామలయంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా టెంకాయలు అమ్మడానికి, ట్రైబల్ వసూలు చేసేందుకు బుధవారం గ్రామ సచివాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ అధ్యక్షతన వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. టెంకాయల వేలంలో పాల్గొన్న కొన్సర్తి నిరంజన్ అత్యధికంగా ఒక లక్ష రెండు వేల రూపాయలు పాడి సొంతం చేసుకున్నాడు. తై బజార్ వసూలు చేయడానికి గాను రు.53 వేలకు మస్కాని లింగస్వామి తీసుకోగా, లడ్డు ప్రసాదం విక్రయానికి మసున రవి రు. 11 వేలకు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగి పురాతన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలను పాటిస్తూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుపరుస్తున్నట్లు తెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వేలంపాట ద్వారా వచ్చిన ఇట్టి ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి, బ్రహ్మోత్సవాల నిర్వహించేందుకు వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కెటి తిరుపతయ్య ,మల్లి శంకరయ్య , చిత్తూరి ఇందిరమ్మ, బాలాజీ , ఇర్కు ఎల్లేష్, నల్లగొండ ప్రభాకర్, సింగం రాజల్, లక్ష్మి నర్సు, రామరాజు,రమణ, ఉప్పరి శివ,కావేటి తరుణ్, కొన్సర్తి వెంకటేష్,బాలస్వామి,హరితేజ గౌడ్, పృధ్వీరాజ్, నరసింహ, శివప్రసాద్ గౌడ్, తదితరులు వ్యాపారస్తులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

### - అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముసిని వెంకటేశ్వర్లు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముసిని వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. బుధవారం గద్వాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం(ఎం.పి.డి.ఓ)లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి (ఎం.ఎల్.సి) ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రం వద్ద అన్ని మౌలిక సదుపాయాలతో పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూసుకోవాలన్నారు. జిల్లాలో 225 మంది ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలియజేశారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గం ఇద్దరు శాసనసభ్యులు, ఎం.ఎల్.సి 1, జెడ్పిటిసి 12, మున్సిపాలిటీల వారిగా గద్వాల్ 37, అయిజ 20, వడ్డేపల్లి 10, అలంపూర్ 10 మంది కౌన్సిలర్లు , ఎం.పి.టి.సి. లు మండలాల వారిగా గద్వాల్ 13, ధరూర్ 12, కేటిదొడ్డి 11, గట్టు 15, మల్దకల్ 13, అలంపూర్ 05, ఉండవెల్లి 10, అయిజ 15, వడ్డేపల్లి 05, ఇటిక్యాల 15, మానవపాడు 09, రాజోలి 10 మొత్తం 225 మంది ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీ ల పరిధి మార్క్ చేసి బార్కేడింగ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని , క్యు పద్ధతి పాటించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ కాంతమ్మ, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ



**గద్వాల మేజర్ న్యూస్** గురువారం జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికలకు సంబంధించి గద్వాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం(ఎం.పి.డి.ఓ)లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ .ఆనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ను పర్యవేక్షించారు.

# పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి

### - టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**మక్తల్, మేజర్ న్యూస్:** తెలంగాణలో టెట్ ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే అని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగులపై భారం మోపడమే అవుతుందని మండిపడ్డారు. నోటిఫికేషన్లో ఒక పేపర్కు దరఖాస్తు చేసుకుంటే రూ వెయ్యి,రూపాయలు రెండు పేపర్లకు రెండు వేలు రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని ప్రభుత్వం నిరుద్యోగులపై అప్లికేషన్ల పేరుతో వసూలు చేసే వైఖరి సరికాదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోవు అనడానికి నిదర్శనం ఇదేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు అప్లికేషన్ ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వమంటే ఫీజులు పెంచడం, నిరుద్యోగులపై భారం మోపడమేనా అని ప్రశ్నించారు. పెంచిన ఫీజులను తగ్గించాలని లేదంటే తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని మహేష్ గౌడ్ హెచ్చరించారు.

## చరిత్రని వక్రీకరించి తీసిన రజాకార్ సినిమాని నిషేదించాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు డిమాండ్

### - బీజేపీ కనుసన్నుల్లో మతాన్ని కించపరచి రెచ్చగొట్టే ఇలాంటి సినిమాలు తీయడం సహించరానిది

### - సెన్సార్ బోర్డు బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారింది



**గద్వాల మేజర్ న్యూస్ :** నిజాం నియంతృత్వా నికి వెట్టిచాకారి విముక్తి కై కమ్యూనిస్టులు (సిపిఐ పార్టీ) నడిపిన మహెూత్తర వీర తెలంగాణ సయుధ పోరాటాన్ని నేడు వక్రీకరించి మతాలను రెచ్చగొట్టే విధంగా ఉందని ఈసినిమాను వెంటనే నిషేదించాలని తీసిన, తీయించిన వారపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జోగులాంబ గద్వాల జిల్లా సమితి డిమాండ్ చేసింది ఈమెరకు బుధువారం నాడు అపార్టీ జిల్లా కార్యాలయం గద్వాలలో మీడియా సమావేశం నిర్వహించి జిల్లా కార్యదర్శి బి.ఆంజనే యులు మాట్లాడుతూ.. తెలంగాణాలో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో సాగుతున్న దోపిడీ దౌర్జన్యాలకు వెట్టిచారికి దొర బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అనే దుర్మార్గలకు అణిచివేతకు అలాగే భూమి కోసం భూక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వన సాగిన మొహెూత్తర సయుధ పోరాటంలో హిందువులు ముస్లింలు కలిసికట్టుగా పాల్గొని నిజాంల నాల్గున్నారా వెలమంది రక్తతర్పణంతో తరిమికొట్టారని పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,10వేల గ్రామాలను విముక్తి చేశారని అలాంటి పోరాటాన్ని నేడు రజాకార్ సినిమా పేరుమీద బీజేపీ కనుసన్నుల్లో హిందువులకు ముస్లీంలకు యుద్ధం గా పేర్కొనడం సమాజంలో అశాంతిని నెలకొల్పడమే వారి ఉద్దేశం గా కనపడుతున్నాధన్నారు అంటే బీజేపీ రెచ్చగొట్టే ఉద్దేశం తోనే ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నాదని విమర్శించారు అందుకే ఈ సినిమాని నిషేదించాలి అలాగే హిందువులు ముస్లీంలు ఎవరుకూడా రెచ్చిపోకుండా ఇది ఏన్నికల రాజకీయ కుట్రగా భావించి మతోన్మాద పార్టీకి బుద్దిచెప్పాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశం లో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల ఇంచార్జి సుంకులమ్మ మెట్టు మహేష్,నాయకులు ప్రకాష్,ఏఐటీయూసీ నాయకులు నాగరాజు, పచ్చర్ల మురళి, ఏఐఎస్ఎఫ్ నరేష్, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి



**నవాబ్పేట మేజర్న్యూస్:** గురుకుంట మాజీ సర్పంచ్ సంతపురం రవీందర్ రెడ్డి అన్న సంతపురం రాజేందర్ రెడ్డి ప్రథమ పుత్రిక వివాహం కార్యక్రమంలో పాల్గొన్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాజ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ కోట్ల రాజేష్ శ్రీహరి శివరాములు మనికంఠ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ బిజెపికి రాజీనామా



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్ బిజెపికి రాజీనామా చేసినట్లు బుధవారం వెల్లడించారు. కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జడ్చర్ల అసెంబ్లీ స్థానానికి బిజెపి నుండి టికెట్ ఇచ్చినందుకుగాను ఆ పార్టీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో మళ్లీ సొంతగూటికి చేరుతున్నట్లు మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు, ఈనెల 29న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు మాజీ మంత్రి వెల్లడించారు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు రవిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో ఆనంద్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రామ్ రెడ్డి, అంజయ్య గౌడ్, రమ కాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వేముల బాలకృష్ణ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాటును బుధవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రారంభించారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విక్రమ్ గౌడ్ నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై ,గ్రామ సమీపంలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయంలో జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపిటిసి రోజా జగన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల రాములు గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మనోజ్ కుమార్, బురుగు పల్లి ఏల్ల గౌడ్, రహిమాన్ పాల్గొన్నారు,

## నాగర్‌కర్నూల్ జిల్లాలో 9 లక్షల 69 వేల 750 రూపాయలు సీజ్

### - 1082 లీటర్ల మద్యం సీజ్ - 94 మంది బైండ్ ఓవర్

### - 23 ఆయుధాలు స్వాధీనం - జిల్లా ఎస్పీ

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్ ఉన్న నేపద్యంలో రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులోకి ఉన్నందున నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ఆరు చెక్ పోస్టలలో 24ల7 ముమ్మర తనిఖీలు చేయడం జరుగుతుంది, దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఈరోజు వరకు 11 క్యాష్ సీజ్ కేసులు చేసి 9,69,750/- క్యాష్ నీ సీజ్ చేయడం జరిగింది, 48 లిక్కర్ కేసులు చేసి 1078 %×వీఖీ% మరియు బీర్ బాటిల్స్, 04 లిటర్స్ నాటు సారా సీజ్ చేయడం జరిగింది అమౌంట్ 4,12,073, 67 బైండ్ ఓవర్ కేసులు చేసి 94 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగినది, అలాగే 23 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ తెలిపారు.

## డీకే అరుణ గెలుపుకై ప్రతి కార్యకర్త సిద్ధమవ్వాలి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంటు మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం బుధవారం డికె.అరుణ నివాసంలో నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజిపి అభ్యర్థి డీకే అరుణ గెలుపు కై ప్రతి ఒక్కరు భాద్యత యుతంగ పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డికె అరుణ, నాగురావు నామాజీ, డోకుర్ పవన్‌కుమార్ కొండయ్య, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, పగడల శ్రీనివాస్, రాజవర్ధన్ రెడ్డి, నర్సింలు గౌడ్,పాండురంగ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రథంగ పాండురంగ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, కె.సతీష్ కుమార్, రమేష్, బుడ్డన్న సాహితీ రెడ్డి, బాల త్రిపురసుందరి, పాల్గొన్నారు.

### సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు

## తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి సమన్వయంతో పనిచేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఐ.డి.ఒ.సిలోని ప్రజావాణి హాల్లో ఏర్పాటు చేసిన సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సెక్టార్ అధికారులు ప్రతినిధులని వారు ఎంత సమర్థవంతంగా పనిచేస్తే ఎన్నికలు అంత సజావుగా ప్రశాంతంగా పూర్తి అవుతుందన్నారు. అందుకే సెక్టార్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ స్థానిక వ్యక్తులతో పరిచయం ఏర్పాటు చేసుకోవడం, రూట్ సరిగ్గా అర్థం చేసుకోవడం స్థానిక సమస్యలను ఆకళింపు చేసుకొని ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద చలువ నీడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రమేష్ రెడ్డి సెక్టార్ ఆఫీసర్లకు వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. త్వరలోనే పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సెక్టార్ అధికారులు పోలీస్ సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## స్వంత పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ వినియోగం

### - జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసిన గ్రామస్తులు



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామాలలో పారిశుధ్య పనులలో భాగంగా తడి, పొడి చెత్తలను తొలగించడానికి వినియోగించాల్సిన గ్రామపంచాయతీ ట్రాక్టర్లు ను ప్రవేట్ పనులకు, స్వంత పనులకు వాడుకుంటున్న సంఘటన మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామంలో బుధవారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా ఉన్న చంద్రా గౌడ్ తన బాధ్యతలను విస్మరిస్తూ గ్రామపంచాయతీ పనులకు వాడుకోకుండా ట్రాక్టర్ను అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తుండగా వారు యదేచ్ఛగా ప్రవేట్ పనులకు వాడుకుంటున్నట్లు తెలిపారు. అందరు చూస్తుండగానే గ్రామంలోని ప్రవేట్ పనులకు జిపి ట్రాక్టర్లను వాడడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతున్నదని వాపోయారు. బుధవారం ఇట్టి సంఘటనను జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఇట్టి సంఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ బలరాం నాయక్ వివరణ ఇస్తూ జిపి ట్రాక్టర్ వాహనాన్ని ప్రైవేట్ గా ఇతరత్ర పనులకు వాడరాదని, ఇట్టి విషయంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## గోపాల్పేట జెడ్పిటిసి టిఆర్ఎస్ మండల నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది గోపాలపేట జెడ్పిటిసి మంద భార్గవి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోదండం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, బుద్దారం ఎంపీటీసీ అద్రు శ్రీదేవి ఆద్రు విష్ణు, తాడిపర్తి ఎంపీటీసీ, బుద్ధారం కృష్ణారావు రాములు, వనపర్తిలో ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అంతకుముందుకు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న, గంటా వెంకట్ రెడ్డి, శ్రీశైలం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు

## అప్పిరెడ్డిపల్లి పాఠశలలో తీవ్ర మంచి నీటి ఎద్దడి





**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** అప్పిరెడ్డిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 8వ తరగతి 166 మంది విద్యార్థులు ఉన్నారు స్కూల్ దగ్గర ఉన్న మంచినీళ్ల బోర్లు చెడిపోయి మూడు సంవత్సరాల అవుతుంది స్కూల్ విద్యార్థులకు నీళ్లు త్రాగడానికి ఇబ్బందిగా కావడంతో దీంతో నీళ్లు త్రాగడానికి చాలా కష్టంగా ఉన్నది వెంటనే స్కూల్ దగ్గర ఉన్న రెండు మంచి నీళ్ల బోర్లను బాగు చేయాలని ఎంపీడీవో సిపిఎం నాయకుడు ప్రశాంత్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757